## ఎమ్మెల్యే కూసుకుంట్లతోనే మునుగోడు అభివృద్ధి



ఖుదాభక్ష్‌పల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

మర్రిగూడ, నవంబర్ 7 : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితోనే మునుగోడు నియోజక వర్గ అభివృద్ధి సాధ్యమని మండలంలోని ఖుదాభక్ష్‌పల్లి సర్పంచ్ ఆంబోతు సుధాకర్ నాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు పందుల పాండుగౌడ్ అన్నారు. మంగళవారం గ్రామంలో బీఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గం మరింత అభివృద్ధి కోసం కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మైలారపు పార్వతమ్మాగిరేశ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాదగోని శేఖరయ్య, నాయకులు ఆంబోతు లక్ష్మణ్‌నాయక్, ఎండీ.సికిందర్, ఐతరాజు నాగరాజు, దూసరి పాండు, ఏర్పుల పెంటయ్య, బొడ్డుపల్లి సైదులు, జీవన్, సిరగోని మహేందర్, మహేశ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- వైస్ ఎంపీపీ వెంకటేశ్‌గౌడ్, సర్పంచ్ యాదయ్య

మర్రిగూడ, నవంబర్ 7 : ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కలిసి కట్టుగా పనిచేయాలని వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్‌గౌడ్, సర్పంచ్ నల్ల యాదయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ బూత్ ఇన్‌చార్జిల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను, పార్టీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించాలని సూచించారు. మునుగోడు ఉప ఎన్నిక తర్వాత కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి నాయకత్వంలో మండల కేంద్రం అభివృద్ధి చెందిందని, మరింత అభివృద్ధి కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యుడు ఎండీ. యాకూబ్‌అలీ, బీఆర్ఎస్ మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొల్కులపల్లి యాదయ్య, నాయకులు చెర్కు శ్రీరాములు గౌడ్, పగడాల రఘు, గ్యార యాదయ్య, శిలువేరు చిన్నరాములు, గునగంటి వెంకటేశ్, వట్టికోటి శేఖర్, పిట్టల కృష్ణ ముదిరాజ్, నల్ల శేఖర్, రావిరాల మనోహర్, బచ్చు శ్రీధర్, పగడాల శ్రీశైలం, అభిరామ్, ఆమంచ హరీశ్ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్స్ పోయినవి**

రమావత్ లలిత W/o. సైద, నిమ్మ నాయక్‌తండ, H/o. చలకూర్తి గ్రా. పెద్దవూర మం॥, నల్లగొండ (జి) నివాసికి చెందిన చలకూర్తి రెవెన్యూ గ్రామంలో సర్వే నెం.695, ప్లాట్ నెం.8కు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్స్ (డాక్యుమెంట్స్ నెం.1293/2008, 2735/2007) నిమ్మనాయక్ తండ నుండి పెద్దవూర ఆటోలో ప్రయాణిస్తుండగా పోయినవి దొరికినవారు సంప్ర॥9951769658.

**PLOT FOR SALE**

★Iconic Infra: హైదరాబాద్ HMDA & DTCP అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్లు @ శ్రీశైలం హైవే కొత్తూరు, సాగర్ హైవే బొంగులూరు, యాచారం & విజయవాడ హైవేలలో. 9154102338.
NT-320528

**WANTED**

★ రక్షణ సెక్యూరిటీ ఫోర్స్ నల్గొండలో షాపింగ్ మాల్స్ కొరకు పని చేయుటకు సెక్యూరిటీ సూపర్‌వైజర్ మరియు సెక్యూరిటీ సిబ్బంది మరియు వాలెట్ పార్కింగ్ డ్రైవర్ అర్జెంటుగా కావలెను. 12 గంటల Duty. సంప్ర: 8500199996, 9866949219
NT-320232

**DISTRIBUTORS WANTED**

★Wanted 4G బ్రాండ్ పరోటా (Parota) ప్యాకెట్స్ మార్కెటింగ్ మరియు సేల్స్ కొరకు మండలాలు మరియు జిల్లాల వారీగా డిస్ట్రిబ్యూటర్లు కావలెను. 8074422844.
NT-320905-All

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (TS No. 1) Hyd. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులకు/పేషెంట్ల సేవకు, వంట/ఇంటి పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. తెలంగాణ అంతటా వర్కర్లను మీ ఇంటికి పంపగలము. Ph: 9618802390, 9912611122.
NT-314452

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు :
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం॥ నల్లగొండ.

| | | |
|---|---|---|
| నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635 |
| హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638 |
| మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638 |


# ప్రతి కుటుంబానికీ కేసీఆర్ ధీమా

- బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే మిర్యాలగూడ అభివృద్ధి
- మరోమారు ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి
- ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



ఎన్నికల ప్రచారంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ, నవంబర్ 7: బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం మరోమారు అధికారం చేపట్టిన వెంటనే ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల బీమా అందిస్తామని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు, విద్యానగర్, ఈదులగూడ, రాంనగర్‌బంధం, ఇందిరమ్మ కాలనీ, అగ్రిగోల్డ్ కాలనీ, సుభాశ్‌నగర్, వివేకానందనగర్ ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రగతియాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా కాలనీల ప్రజలు ముఖ్యంగా యువకులు, మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి డప్పు వాయిద్యాలు, కోలాటాలతో ఘనంగా స్వాగతం పలికారు. అభిమానులు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే హౌసింగ్‌బోర్డులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, మిర్యాలగూడలో జరిగిన అభివృద్ధిని వివరించి ఓటు అభ్యర్థించారు. రాబోయే ఎన్నికల్లో తనను అధిక మెజార్టీతో గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల తర్వాత రూ.400కే వంట గ్యాస్, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా అర్హులైన పేద మహిళలకు రూ.3వేల జీవన భృతి కల్పిస్తామని, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.15 లక్షలకు, ఆసరా పింఛన్ రూ.5వేలు, దివ్యాంగులకు రూ.6వేలుగా దశలవారీగా పెంచుతామన్నారు. తెల్లరేషన్ కార్డుఉన్న వారందరికీ రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు.



విద్యానగర్‌లో ముస్లింను పలుకరించి ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు

### రూ.856.30కోట్లతో అభివృద్ధి

మిర్యాలగూడ పట్టణాన్ని కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రూ.856.30 కోట్లతో సీసీరోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, ప్రధాన రహదారులు, జంక్షన్ల అభివృద్ధి, భవనాల నిర్మాణం, పెద్ద చెరువు సుందరీకరణ పనులు చేపట్టినట్లు చెప్పారు. దాంతో పాటు రూ.28.43కోట్లతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేశామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా రూ.511.65కోట్లతో లబ్ధిదారులకు చేయూతనిచ్చినట్లు వివరించారు. రాష్ట్రంలో మళ్లీ సీఎం కేసీఆర్ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మిర్యాలగూడ పట్టణాభివృద్ధిని కొనసాగేందుకు ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జునాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మన్నెం విజయలక్ష్మి, సాధినేని శ్రీనివాస్, పశ్యా శ్రీనివాస్‌రెడ్డి, దైద సోము సుందర్, మన్నెం లింగారెడ్డి, మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డ నందకిశోర్‌యాదవ్, మెరుగు సంజయ్, ఘంటా శ్రవణ్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, పునాటి లక్ష్మీనారాయణ, కూనల గోపాలకృష్ణ, ముజ్జా రామకృష్ణ, పల్నాటి జానకిరెడ్డి, కొత్త వెంకట్, నాగరాజు, కిరణ్ పాల్గొన్నారు.



ఈదులగూడెం చౌరస్తాలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు ప్రచారంలో పాల్గొన్న కాలనీవాసులు



ప్రచారంలో వృద్ధురాలిని ఆప్యాయంగా పలుకరిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు నల్లమోతు సిద్ధార్థ

## బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి జరిమానా

మిర్యాలగూడ, నవంబర్ 7: బైండోవర్ నిబంధనలు అతిక్రమించిన వ్యక్తికి తాసీల్దార్ హరిబాబు మంగళవారం రూ.లక్ష జరిమానా విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణానికి చెందిన రౌడీషీటర్ ఇంజమూరి కొండల్‌ను వన్‌టౌన్ పోలీసులు ఎన్నికల షెడ్యూల్‌కు ముందు తాసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సదరు వ్యక్తి బైండోవర్ నిబంధనలు అతిక్రమించి ఇటీవల మరో వ్యక్తిపై దాడి చేశాడు. దాంతో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకొని తాసీల్దార్ ఎదుట హాజరు పర్చారు. నిబంధనలు అతిక్రమించిన కొండల్‌కు తాసీల్దార్ రూ.లక్ష జరిమానా విధించారు. వాటిని నిందితుడు చలానా రూపంలో చెల్లించి రసీదును తాసీల్దార్‌కు అందించాడు. తిరిగి నేరానికి పాల్పడితే జైలు శిక్ష ఉంటుందని అతడిని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, ఎస్ఐ శివతేజ, ఆర్ఐ శ్యాంసుందర్ పాల్గొన్నారు.



నిందితుడికి జరిమానా విధిస్తున్న తాసీల్దార్